# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 07 అక్టోబరు, 2025 | పేజీలు :08


## యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి : వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ,శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్.టి పాఠశాలలోనే చదువుకుంటాం

### సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థుల ధర్నా
### అధికారుల హామీతో
### ఆందోళన విరమణ





ప్రజాపక్షం / సిర్పూర్ టి : సిర్పూర్ టి మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమవారం ఉదయం రోడ్డుపైకి వచ్చి ధర్నా నిర్వహించారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులను జైపూర్‌లోని పాఠశాలకు తరలించగా, అక్కడ వసతి, భోజన సౌకర్యాలు లేక తిరిగి ఇళ్లకు వచ్చేశామని విద్యార్థులు తెలిపారు.విద్యార్థులు మాట్లాడుతూ తాము సిర్పూర్ టి పాఠశాలలోనే చదువుకోవాలి, వేరే చోటు వద్దు అని 8వ తరగతి అన్నారు. ధర్నా కారణంగా రోడ్డుకు ఇరువైపులా భారీ ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని చల్లార్చే ప్రయత్నం చేశారు. విద్యార్థుల ఆందోళనకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఆర్ఇఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ విద్యార్థులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలు తెలుసుకుని, త్వరలో పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సిర్పూర్ టి తహసీల్దార్ రహీం ద్దీన్ పై అధికారులతో మాట్లాడి, సౌండ్నెస్ సర్టిఫికెట్లు ఆర్ అండ్ బి శాఖకు పంపించి, రెండు మూడు రోజుల్లో విద్యార్థులను కాగజ్‌నగర్ సుప్రభాత్ లేదా విజయనగరం పాఠశాలకు తాత్కాలికంగా తరలించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అధికారుల హామీతో విద్యార్థులు, తల్లిదండ్రులు చివరకు ధర్నాను విరమించారు.

### కోతకు వచ్చిన వరి పంట
# వరుణదేవా కరుణించు..

### దిగులుపడుతున్న రైతన్న..

ప్రజాపక్షం / నందిపేట్ (నిజామాబాద్): ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందనగా వరుణ దేవుడు కరుణించడం లేదు. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్తితి. నందిపేట్ మండలంలో ముందుగా నాట్లు వేసిన రైతుల పరిస్తితి అగమ్యగోచరంగా తయారైంది. మండలంలో కంటం, తల్వేద తదితర గ్రామాల్లో రైతులు బోరుబావుల వద్ద నాట్లు వేశారు. అవి ఇప్పుడు కోతకు వచ్చాయి. జిల్లాలో వరి సుమారు నాలుగు లక్షలకు పైగా విస్తీర్ణంలో నాట్లు వేశారు. జిల్లాలో చాలా మండలాల్లో రైతులు కోతలు కోస్తున్నారు. ఈ సమయంలో వాయుగుండం రావడం భారీ వర్షాలు పడడంతో కోతకు వచ్చిన వరి అడ్డం పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట కోసిన వారు వడ్లను ఆరబోయడం కోసం నానా తంటాలు పడుతున్నారు. ఇంకా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. ముందుగా నాటితే ఎన్ని తంటాలో... రెండవ పంట చివరి దశలో సాగునీటి ఇబ్బంది ఉంటుందని భావిస్తే ఈ పరిస్థితి నెలకొందని రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని లేకుంటే నష్టపోతామని రైతులు అంటున్నారు.




## కష్టపడ్డ వారికే కాంగ్రెస్ పార్టీ గుర్తింపు..



### సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి
### కెకె మహేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేకే మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత పది సంవత్సరాల నుండి కష్టపడిన వారిని గుర్తించి వారికి స్థానిక సంస్థలలో టికెట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వము ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలోనే అనేక అభివృద్ధి పనులను చేశామని, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేశామని తెలిపారు. ఉచిత బస్సు, నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 లకే సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను కొనసాగిస్తున్నామని, రైతులకు రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, సబ్సిడీ పరికరాలు అందించి రైతులకు అనేక ప్రయోజనాలు చేస్తున్నామని అన్నారు. అలాగే మహిళలను లక్షాధికారులను చేయడమే పట్టుదలగా వారికి పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, సూపర్ మార్కెట్‌లు, వాహనాలు అందించి వారి జీవన ప్రమాణాలు పెంచుతున్నామన్నారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ స్థానాల నుండి ఎంపీపీలు, వార్డు మెంబర్ స్థానాల నుండి సర్పంచుల వరకు అలాగే జడ్పీటీసీలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేరా బేగం, వైస్ ,చైర్మన్‌లు రామ్‌రెడ్డి, లక్ష్మ ణ్, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, ఉపాధ్యాక్షులు గౌస్, నాయకులు చెన్ని బాబు, లింగం గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, దేవేందర్, దేవానంద్, బాలు, వెంకటేష్, మూర్తి, గంగన్న, మల్లారెడ్డి,బాలయ్య, బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలపై అవగాహన

ప్రజాపక్షం/జగిత్యాల: సోమవారం జగిత్యాల కేంద్రంలోని ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కాలేజ్‌లో పోటీ చేయు అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు సంబంధించిన ఆర్వో, ఏఆర్వోలకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి స్థానిక ఎన్నికలలో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా, నిబద్ధతతో, క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఆర్వో, ఏ ఆర్వోలు పాల్గొన్నారు .

## చాగంటి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు

ప్రజాపక్షం/ధర్మపురి: జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో ఈ నెల 11, 12 తేదీలలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన వేత్త చాగంటి కోటేశ్వరరావు కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో సోమవారం స్థానికంగా ముమ్మర ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ మేరకు ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం కార్యానిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులుప్రవచన కార్యక్రమం స్థల పరిశీలన జరిపారు. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదేశాల మేరకు స్థానిక బ్రాహ్మణ సంఘం ప్రక్కనున్న శ్రీమఠం స్థలంలో దాదాపు 20 వేల మంది చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లను ప్రారంభించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, మున్సిపల్ సానిటరి ఇన్స్‌ఫెక్టార్ చిట్యాల గంగాధర్ తదితరులు ఉన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన వారిని శిక్షించాలి

ప్రజాపక్షం/రామగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా వెదుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పంటిచ్చి అహుతి చేసిన దుండగులపై కఠిన శిక్ష విధించాలని సింగరేణి ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, అంబేద్కర్ గ్రహీత ఇరుగురాల శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. దుండగులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మరొక మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పగడ్బందీగా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : కమాన్ పూర్ మండలం గొల్లపల్లి, పెరపల్లి, రొంపికుంట, నాగారం గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ బాకీ కార్డులు కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు పంపిణీ చేసారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలని అన్నారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# న్యూఇండియా పార్టీకి షోకాజ్ నోటీసు జారీ : కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి : న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021–22, 2022–23, 2023–24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇవ్వామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట



సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

# అకాల వర్షం.. అన్నదాత గోడు పట్టదా?

ప్రజాపక్షం/వెల్గటూర్: ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయానికి అకాల వర్షం రూపంలో రైతు పండించిన పంట నెలకొరిగి రైతుల కంట్లో కన్నీరే మిగిల్చిందని మండల రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షం వల్ల రైతులు పంట నష్టపోయామని ప్రభుత్వమే వారికి నష్ట పరిహారం అందించి ఆదకోవాలని వేడుకుంటున్నారు. మండలంలోని పలు గ్రామాలలో రైతుల పరిస్థితి దయనీయంగా మరింది. పంటచేతికి అందే సమయానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు సతీష్ అనే రైతు 5 ఎకరాల పొలం సాగు చేయగా నేడు కురిసిన భారీ వర్షానికి 3 ఎకరాల వరకు పొలం నెల మట్టం అయిందని



కన్నీటి పర్యంతం అయ్యారు . 20 రోజులు అయితే పంట చేతికి వచ్చే సమయంలో రైతుకు తీరని నష్టం వాటిల్లిందని ప్రభుత్వనష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎంఎల్ఎ సంజయ్ పరామర్శ



ప్రజాపక్షం/మల్లాపూర్: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను, అనారోగ్యంకు గురైన పలువురిని ఎంఎల్ఎ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సుద్దల రాజు, రెవెల్లి ఎల్లయ్య, దొడే గంగారెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, ఎర్ర సంపత్, జిన్న సంజీవ్, యటకార్ల నవీన్ కుటుంబాలను పరామర్శించి మనోదైర్యం కల్పించారు. ఎంఎల్ఎ వెంట మాజీ వైస్ ఎంపీపీలు గౌరు నగేష్, సుద్దాల నడిపి గంగారాం, గ్రామశాఖ అధ్యక్షులు చింతల రమేష్, నాయకులు సుద్దాల చిన్నగంగారాం, లింగారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# గ్రూప్–1 సాధించిన విద్యార్థిని ప్రతిభకు అభినందన






ప్రజాపక్షం/జగిత్యాల: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకొంటున్న సారంగపూర్ మండలం అర్పపల్లి గ్రామానికి చెందిన డి ప్రతిభ డీఎస్పీగా ఎన్నికైన సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు కరస్పాండెంట్ శ్రీపాద నరేష్‌లు ప్రతిభను సన్మానించారు. అనంతరం జగిత్యాల ఎంఎల్ఎ సంజయ్‌కుమార్‌ని కలువగా వారు ప్రతిభను అభినందిస్తు తన నియోజకవర్గం నుంచి ఒక మహిళ డీఎస్పీగా ఎన్నిక కావడం తనకు కూడా గర్వకారణమని నియోజకవర్గంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులంతా ప్రతిభను ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో జగిత్యాల నియోజకవర్గం నుంచి మరింత మంది సివిల్ సర్వీసెస్ గ్రూప్ వన్ కేడర్‌లో ఉద్యోగాలకు ఎన్నికై ప్రజలకు సేవ చేయాలని, మన నియోజకవర్గాన్ని ఉద్యోగాల సాధనలో కూడా ముందు వరుసలో ఉంచాలని అందుకు అవసరమైన సహాయాన్ని ప్రోత్సాహాన్ని అందించడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్‌ని మర్యాదపూర్వకంగా కలువగా వారు ప్రతిభను అభినందిస్తు యూనిఫాం సర్వీస్‌లో ఉండే గొప్పతనాన్ని ప్రజలకు సేవ చేసే విధానాన్ని అలాగే రాజకీయ ఒత్తిళ్లను, ఉద్యోగంలో ఎలా అధిగమించాలని అనే విషయాలపై తన సలహాలను సూచనలను తెలియజేశారు.ప్రస్తుతం సమాజంలో గతంలో కంటే క్రైమ్ చేసే పద్ధతుల్లో తేడా ఉండడం వల్ల మనం కూడా అప్‌డేట్ కావాలని, ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగమైన మన జ్ఞానమే మన బలం కనుక న్యాయరంగా చట్టపరంగా ముందుకు వెళ్లితే ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ మాట్లాడుతూ తాను ఈ ఉన్నత ఉద్యోగం సాధించడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చి, మంచి గైడెన్స్ ఇచ్చిన నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద నరేష్‌కి, తనకు విద్య నేర్పిన గురువులకు ఎప్పటికి రుణ పడి ఉంటానని వారందరికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## మంత్రిపై వ్యాఖ్యలు బాధాకరం




ప్రజాపక్షం/గొల్లపల్లి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావాలి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ అన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ,మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర మంత్రిని ఉద్దేశించి ఏక వచనంతో మాట్లాడటం సరైనది కాదని అనాల్సినంత అవసరం ఏముంది అసలు ఎందుకు అనాల్సి వచ్చిందన్నారు.మాదిగ అంటే అంతా చులకన భావం ఉండటం ఎంతవరకు కరెక్ట్ మంత్రి పొన్నం ప్రభాకరే ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనైనా మంత్రి అడ్లూరిపై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.మానాలనరేష్,రేగుంట మల్లేష్ ,బెక్కం గంగారాం ,మేక స్వామి ,బెక్కం రవి ,అడ్లూరి హన్మాండ్లు,కొల్లూరి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# 24గంటల్లో మాదిగలకు క్షమాపణ చెప్పాలి

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నిన్న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచరమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాకుంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టి బొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు డబ్బులు, పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని,



ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హన్మంత్, కొల్లూర్ సురేందర్, న్యాతరి రమేష్, రమేష్, గంగాధర, మధుకర్, చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్, న్యాతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ పోటీల న్యాయ నిర్ణేతగా నాగ నరేంద్ర

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : అసోం రాష్ట్రం గౌహతిలో ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన అచ్చి నాగ నరేంద్ర న్యాయనిర్ణేతగా (లైన్ జడ్జ్ గా) ఎంపికయ్యారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (న్యూ ఢిల్లీ) నుంచి అధికారిక ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అంపైర్‌గా సేవలందించిన ఆయనకు ఇది ప్రపంచ స్థాయి పోటీల్లో తొలి నియామకం కావడం విశేషం. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గర్వకారణమని నాగ నరేంద్ర తెలిపారు. మరింత బాధ్యతగా తీసుకుని, క్రీడా రంగంలో ఉన్నతస్థాయికి చేరుకోవడమే లక్ష్యమని చెప్పారు.

# ప్రతీ కార్యకర్త.. బిఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి : సుధాటి

ప్రజాపక్షం/ముత్తారం : ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మండల కేంద్రంలోని ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయఢంకా మోగించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ముత్తారం మండల మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు.ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పూటగడుపుతున్నారని ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ముత్తారం గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ,వార్డ్ మెంబర్లు,లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు,420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రతి ఇంటింటికి ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల సత్తా చాటాలని అన్నారు.ప్రతి ఒక్కరు సహకరించి బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించి పూర్వ వైభవం తేవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల బీసీసెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రావుల సతీష్ పటేల్,మాజీ ఉపసర్పంచ్ దేవుని సతీష్, మాజీ వార్డు సభ్యులు అమ్ము కుమార్, కేతిరి మల్లేష్, మిన్నపురపు రవి, రాగుల రాజేశం, మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య,రాగుల రవి,అల్లం రాజయ్య,అమ్ము వినోద్ కుమార్,కలవైన బాలమల్లు,తూటి లచ్చులు,తూండ్ల చందు,అల్లం రవి,అమ్ము శ్రీనివాస్, అమ్ము ప్రభాకర్, తాత తిరుపతి, చిర కుమార్, పెయ్యాల అంజి,పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రపతి అవార్డు అందుకున్న సిరిసిల్ల బిడ్డ

ప్రజాపక్షం/ వేములవాడ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం, నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన వంగపల్లి మల్లేశం బాగ్యా దంపతుల కుమారుడు మని సాయి వర్మ సిఎంఆర్ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ స్వచ్ఛంద సంస్థలో చేరి, అత్యంత ప్రతిభ కనబరిచి, సమాజ సేవలో అద్భుతంగా కృషి చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సోమవారం ఢిల్లీలోని రాజ్ భవన్ లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. యువత మరిన్ని మంచి పనులు చేసి రాష్ట్రానికి మరెన్నో అవార్డులు తేవాలని కొనియాడారు. అలాగే జిల్లా వ్యాప్తంగా కుమ్మరి కుల సభ్యులు మని సాయి వర్మని అభినందించారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం/ముత్తారం/మంథని: మంథని నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి అంబేద్కర్, దళిత సంఘాల నాయకులు పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగర్ ఆఫ్ కిష్టయ్య, నూకల బానయ్య, ఎరుకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.దళిత బహుజన వర్గాలకు అండగా శ్రీధర్ బాబు దళిత బహుజన వర్గాలకు అండగా నిలుస్తూ వారి అభ్యున్నతికి పాటుపడే వ్యక్తి ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని తెలంగాణ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేగ్గం రాజేష్ అన్నారు. మంథనిలో అంబేద్కర్ భవన నిర్మాణానికి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.

ప్రజాపక్షం/ముత్తారం/మంథని: మంథనిలోని పూసల సంఘం భవన నిర్మాణానికి రూ.60 లక్షలు కేటాయించినందుకు మంత్రి శ్రీధర్ బాబుని మంథని పూసల సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలోకలిశారు. రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పట్టెం నరసయ్య, చేను రవి, కావేటి శ్రీనివాస్, కావేటి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాకీ తీర్చాకే గ్రామాలలో ఓట్లు అడగమనండి

ప్రజాపక్షం/రామగిరి : అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22నెలల బాకీ పడిందని, గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామంటూ 22నెలలైనా ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వృద్ధులకు వికలాంగులకు పించన్లు, మహిళలకు రూ.2500లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డుల్లో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్, మెదర బోయిన కుమార్‌యాదవ్,కాపరబోయినభాస్కర్ ఉన్నారు.

## సుందరం ఫౌండేషన్ ద్వారా పలువురికి సహకారం

ప్రజాపక్షం/ రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం లో పలువురికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ నగదు తో పాటు బియ్యాన్ని మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన దూలం సంపత్ గౌడ్, గీతా కార్మికుడు ఇటీవల ఈత చెట్టు పై నుంచి పడిపోవడం వల్ల కుడికాలు విరిగిన విషయం తెల్సుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆదేశాల మేరకు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంపత్ ను పరామర్శించి 3000రూపాయల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. అలాగే నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ దశదిన ఖర్మ కు వాళ్ళ కుటుంబ సభ్యులకు 25 కిలోలబియ్యం సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేశారు. గతంలో అంత్యక్రియల నిమిత్తం 2000రూపాయలు ఫౌండేషన్ సభ్యులు అందజేయడం జరిగింది. బాపూజీ నగర్లో నివసిస్తున్న కోటగిరి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం,నిత్యవసర సరుకులు సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేయడం జరిగింది. సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, పొన్నం శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సహకారం అందించిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికి పటేల్ కు అలాగే ఫౌండేషన్ సభ్యులకు బాధితుల కుటుంబ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసుపై ఎసిపి విచారణ

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామానికి చెందిన పలువురిపై ఇటీవల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. కాగా, సంబంధిత కేసుపై సోమవారం రోజున రామగుండం ఏసీపీ మాదత రమేష్ విచారణ చేపట్టారు.ఈ విషయంపై ఏసిపి ధర్యాపూర్ గ్రామానికి వెళ్లి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందరు కలసి మెలసి ఉండాలని అన్నారు.ఎవరైనా కులం పేరుతో దూషించినట్లయితే వారిపైన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై రవి కుమార్, పోలీస్ సిబ్బంది, తో పాటు రాజ్ కుమార్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## కక్షతోనే ప్రహరీగోడ తొలగింపు

### విలేకరులతో బాధితుడు అన్నం రాజమల్లు



ప్రజాపక్షం/ముత్తారం : కక్షపూరితంగానే అధికారులు తన ఇంటి ప్రహరి గోడను తొలగించారని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం సీతంపల్లికి చెందిన అన్నం రాజమల్లు ఆరోపించారు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ తన ఇంటి ప్రహరీ గోడ శిథిలావస్థలో ఉండడంతో దానిని ఆనుకొని మరో గోడ నిర్మిస్తున్నానన్నారు.అది గిట్టని గ్రామస్తులు కొందరు కెనాల్ భూమి పై నిర్మిస్తున్నానని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో నోటీసు ఇచ్చి ఒక్కరోజుకే కూల్చడానికి వచ్చారని, రెండు రోజులు గడువు ఇవ్వాలని ఎంపిడీవో సురేష్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్‌ను అడిగినా విన్పించుకోలేదన్నారు.మెయిన్ గేట్ ద్వంసం చేసి పశువ కొట్టంతో సహా ప్రహరీగోడను కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నద్దినాలలో ఉన్న వ్యవసాయ భూమి తనపై పట్టా ఉన్న కూడా అది ప్రభుత్వ భూమి అని గ్రామానికి చెందిన కొందరు తనపై లేనిపోని నిందలు వేస్తున్నారన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంపిడీవో సురేష్‌పై చర్యలు తీసుకోవాలని కేసు వేశానని తెలిపారు.

## బియ్యం అందజేత




ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బియ్యం సోమవారం అందజేశారు. ఇటీవలే నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ మృతి చెందగా దశదిన కు 25 కిలోల బియ్యంతో పాటు 1000 రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సాన రామకృష్ణారెడ్డికి మృతుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, అగ్గిమల్ల సది , చొప్పదండి రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవం శ్రేయస్కరం



ప్రజాపక్షం/పెద్దపల్లి: సోమవారం రోజున సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లకు తెలంగాణ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం యాప్ నిర్వహణ పైన శిక్షణ కార్యక్రమమును మరియు ఎన్.సి.డి (అసంక్రామిక వ్యాధు లు) కార్యక్రమం పై సమీక్ష నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ లో ఎన్.సి.డీ స్క్రీనింగ్ నిర్వహించినపుడు కేసుల వివరాల నమోదు, పరీక్షల వివరాలు,చికిత్స, రెఫరల్ వివరాలు మరియు ఫాలో అప్ చేసిన వివరాలు ఇందులో నమోదు చేయాలని అన్నా రు. జాతీయ అసంక్రామిక వ్యాధుల నివారణ కార్యక్రమంలో 12రకాలప్రోగ్రాంలు నిర్వహిస్తామని అన్నారు. అందులో ఎన్. సి.డి, పాలియాటివ్ కేర్, ఎల్డర్లీ కేర్, టొబాకో, అయోడిన్ , క్లైమేట్ ఛేంజ్, మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ లాంటివి నిర్వహిస్తారు అని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ని ప్రభుత్వ దావఖానాలో ప్రసవం అయేలాగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతి క్షయ వ్యాధి గ్రస్తులను మందులను సక్రమంగా వాడేవిధంగా చూడాలని అన్నారు. ఇంటింటికి జ్వరాల సర్వే చేసి చికిత్స అందించండి. ప్రోగ్రామ్ అధికారులు డా.ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ లు, ఎన్. సి.డీ. జిల్లా కోఆర్డినేటర్ లు ఎ . మధుసూదన్, టి. రాజేశం, జిల్లా డేటా మేనేజర్ మహీందర్ మరియు ఎం. ఎల్. హెచ్. పి.లు పాల్గొన్నారు. అనంతరం ఎన్ క్వాస్ సర్టిఫికేషన్ కు సిరిపురం ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ చేసి గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని సిరిపురం ఉపకేంద్రంను సందర్శించామన్నారు.నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ కార్యక్రమం క్రింద సిరిపురం ఉప కేంద్రం ను ఎంపిక చేయడానికి ఎక్స్టర్నల్ అసెస్మెంట్ చేయడానికి ఢిల్లీ నుండి టీం, డా .ప్రశాంత్, డా .కనుప్రియ వచ్చి, పరిశీలించడం జరిగిందని అన్నారు.

# డబ్బు వసూళ్లు తప్ప అభివృద్ధి శూన్యం..

**నిర్మల్ హరితవనంలో భద్రత లేదు,నీళ్లు లేవు,షెల్టర్లు లేవు ఈ పార్కు ఎవరికోసం ?**

**లక్షల్లో ఆదాయం!సౌకర్యాలు నిల్..! పర్యాటకుల ఉగ్రరూపం..!**

**ప్రజాపక్షం/నిర్మల్ :**నిర్మల్ పట్టణానికి కూతవేటు దూరంలో కేవలం 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గండి రామన్న హరితవనం,తన అటవీ అందాలతో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నప్పటికీ,ఇక్కడ నెలకొన్న కనీస వసతుల లేమి సందర్శకులకు శాపంగా మారింది.నిత్యం వేలాది మంది వస్తున్న ఈ పార్కులో సౌకర్యాలు కల్పించకపోవడంపై ప్రజలు,ముఖ్యంగా మహిళా సందర్శకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హరితవనంలో అత్యంత ప్రాథమిక అవసరాలైన త్రాగునీటి సౌకర్యం పూర్తిగా కరువైంది.దీంతో పాటు,అకస్మాత్తుగా వర్షం వస్తే తలదాచుకోవడానికి కనీసం సెల్టర్లు కూడా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.ఈ మధ్యకాలంలో ''గాజుల సంబరాలు'' వంటి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో నిత్యం వేల సంఖ్యలో జనం వస్తున్నారు.వర్షం పడినప్పుడు తలదాచుకోవడానికి షెడ్లు లేక,పార్కు మధ్య భాగాల్లో సేద తీరేందుకు వసతి లేక పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఆదాయంపైనే ఫారెస్ట్ అధికారుల దృష్టి, అభివృద్ధిపై మొండిచేయి..**

హరితవనం ప్రవేశానికి ప్రతి మనిషి నుండి రూ.25 టికెట్ రుసుము వసూలు చేస్తున్నారు.ప్రతిరోజు 3,000 నుండి 6,000 మందిద వరకు సందర్శకులు వస్తుండగా,దీని ద్వారా హరితవనానికి నెలకు సుమారు రూ.90,000 నుండి రూ.1.80 లక్షల వరకు భారీగా ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది.ఇంత భారీ మొత్తంలో ఆదాయం వస్తున్నప్పటికీ,ఆ నిధులను పార్కు అభివృద్ధికి,పర్యాటకుల సౌకర్యాలకు వినియోగించడం లేదంటూ ఫారెస్ట్ అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు కేవలం ఆదాయ వసూళ్లపైనే దృష్టి సారించి,పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారు అని సందర్శకులు మండిపడుతున్నారు.లక్షల్లో ఆదాయం ఉన్నా,కనీసం శుద్ధి చేసిన తాగునీటి వ్యవస్థను కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు.



**పిల్లలకు ఆటలు లేవు,భద్రత కరువు-ఏమిటీ దుస్థితి..?**

ప్రాథమిక వసతుల లేమితో పాటు,పార్కుకు వచ్చే సందర్శకులకు ఇతర ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి.చిన్నారుల కోసం ఉద్దేశించిన ఈ హరితవనంలో ఆట వస్తువులు లేదా బొమ్మలు లేకపోవడం నిరాశ కలిగిస్తోంది.అలాగే,సందర్శకులు అల్పాహారం లేదా పానీయాల కోసం ఆధారపడటానికి టీ సెంటర్లు లేదా సరైన హోటల్స్ అందుబాటులో లేవు,అంతేకాక,ఇంత పెద్ద సంఖ్యలో జనం వస్తున్నా,హరితవనంలో సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.వసతులు లేకపోవడం వలన అనేక మంది మహిళలు విమర్శిస్తున్నారు.అధికారుల ఈ నిర్లక్ష్య వైఖరి కారణంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన ఈ ప్రాంతం,పర్యాటకులకు కష్టాల కేంద్రంగా మారుతోందని విశ్లేషకులు చెబుతున్నారు.అధికారులు తక్షణమే స్పందించాలి.తాగునీరు,వర్షం నుండి రక్షణ కల్పించే షెడ్లు,పిల్లలు ఆట వస్తువులు,టీ సెంటర్లు,మెరుగైన భద్రత వంటి కనీస వసతులను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని,లేకపోతే ఈ అందమైన హరితవనం పర్యాటకుల ఆదరణ కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## కల్తీ కల్లు కల్లోలం-విషపు మత్తులో నిర్మల్..!

ఎక్సైజ్ అధికారుల అండదండలు..?

**ప్రజాపక్షం/నిర్మల్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలోనే కల్తీ కల్లు మాఫియా విషపు కోరలు చాస్తోంది.సహజ తాటి కల్లు పేరుతో అత్యంత ప్రమాదకరమైన కృత్రిమ మద్యంను పట్టణ ప్రాంతాల్లో అడ్డూఅదుపు లేకుండా విక్రయిస్తున్నారు.ఈ ప్రాణాంతక దందా వెనుక సాక్షాత్తు ఎక్సైజ్ శాఖ అధికారుల లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయనే సంచలన ఆరోపణలు స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.నిర్మల్ పట్టణంలోని నడిబొడ్డునే విషపు కాక్టెయిల్ తయారీ కేంద్రాలు వెలిశాయి.తాటిచెట్లు లేని ప్రాంతాలలోనూ కల్లు దుకాణాలు బోర్డులు దర్శనమిస్తున్నాయి.అధిక లాభాల కోసం ఈ మాఫియా,కల్తీ కల్లు తయారీలో ఇండస్ట్రియల్ కెమికల్స్,క్లోరల్ హైడ్రేట్ వంటి హానికర రసాయనాల,చివరకు యాసిడ్స్ను కలుపుతున్నారు.ఈ విషపు మిశ్రమం కొద్ది మోతాదులో తీసుకున్నా కాలేయం,మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటాయని,అధిక మోతాదులో తీసుకుంటే తక్షణ మరణం సంభవించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.మత్తు కోసం అమాయక ప్రజలు తమ ఆరోగ్యం,జీవితాలను పణంగా పెడుతున్నారు.ఈ మాఫియా కార్యకలాపాలు పట్టణం నడిబొడ్డునే బహిరంగంగా సాగుతున్నా,ఎక్సైజ్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.తమ కార్యాలయాల కనుసన్నల్లోనే జరుగుతున్న ఈ అక్రమాలను అరికట్టడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.నిర్మల్ పట్టణ ప్రజారోగ్యాన్ని బలితీసుకుంటున్న ఈ కల్తీ కల్లు మాఫియాఅధికారుల కూటమిని బద్దలు కొట్టడానికి



ప్రభుత్వం వెంటనే స్పందించాలని తక్షణ ఆపరేషన్ చేపట్టి కల్తీ తయారీ కేంద్రాలను ధ్వంసం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ అక్రమాలకు సహకరిస్తున్న ఎక్సైజ్ ఉన్నతాధికారులపై విచారణ జరిపి,కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే,నిర్మల్ పట్టణంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్థానిక ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.జిల్లా కేంద్రంలోనే ఈ ప్రాణాంతక వ్యాపారం సాగుతున్న తీరుపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ సైనికులు తమ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం గులాబీ సైనికులు కృషి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ అంతర్గం మండల ముఖ్య నాయకుల కార్యకర్తల విస్తుత స్దాయు సమావేశం రామగుండం పట్టణంలోని ఎ.వి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతులను రాజుగా మార్చితే కాంగ్రెస్ పాలనలో రైతులను రోడ్డుమీదికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్కు దక్కుతుందన్నారు. అంతర్గాం ను మండలంగా, ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం భవనాల నిర్మాణం చేసింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రామగుండం నియోజకవర్గంలో పాలకుర్తి అంతర్గాం మండలం రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు లక్ష్యంతో 60 కోట్లతో మూర్మూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసింది కేసీఆర్ అని గుర్తు చేశారు. లిస్టు ద్వారా 27 ఎల్ 17 ఎల్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించే ఆలోచన కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను గ్రామంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు అందించాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలు సైనికుల్లా పని చేసింది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్ కౌశిక లత మాట్లాడుతూ ఆడ బిడ్డను ఆశీర్వదించాలని రాబోవు ఎన్నికల్లో అంతర్గాం జడ్పీటీసీగా గెలిపించాలని అన్నారు. అంతర్గాం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల అండ దండలతో ముందుకు సాగుతానని బిఆర్ఎస్ శ్రేణులను తాము కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన మాసాలను వివరించాలని ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులు అందించాలన్నారు. బి.ఆర్.ఎస నాయకులు కౌశిక హరి మాట్లాడుతూ బిఆర్ఎస్ శ్రేణులకు అండగా నిలుస్తమని వారికి ధైర్యంగా ఉంటామని అన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ మాసాలను విసిగిపోయారని కేసీఆర్ పాలనను కోరుతున్నారు. రాబోవు స్దానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ సమావేశం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కొల సంతోష్ గౌడ్, మట్ట లక్ష్మి, బండారి ప్రవీన్, ధరని రాజేష్, కొలిపాక మధుకర్ రెడ్డి, ధర్మాజీ కృష్ణ, సందెల మల్లయ్య, కొల్లూరి సతీశ్, రాములు, రమణ రెడ్డి, జె.వి.రాజు, పర్లపల్లి రవి, నిమ్మరాజుల రవి, తుంగపిండి సతీశ్, ఎలుక కోంరయ్య, సరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థకు చెల్లించవలసిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించాలి

బి ఎం ఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**ప్రజాపక్షం/రామగిరి:**రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు చెల్లించవలసిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి సారంగపాణి డిమాండ్ చేశారు. సోమవారం రామగుండం ఏరియా 3, OCP.,2, ఏరియా ఉపాధ్యక్షులు అరకల ప్రసాద్ ఏరియా కార్యదర్శి రౌతు రమేష్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదగిరి సత్తయ్య , యతిపతి సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ 2009 సంవత్సరం నుండి ఇప్పటి వరకు సింగరేణి సంస్థకు జెన్కో, ట్రాన్స్కో, కర్ణాటక, మహారాష్ట్ర, సిమెంట్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు రూ.43 వేల కోట్లు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం లాభాల వాటా విషయంలో ప్రదర్శించిన విస్కృత ప్రచారం చేసిన విధంగా సుమారు 65 మంది ప్రజాప్రతినిధులతో సభ ఏర్పాటు చేసి సంస్థకు రావలసిన బకాయిలను చెల్లించాలని,20232024 ఆర్థిక సంవత్సరానికి గత ప్రభుత్వం కూడా డెవలప్ మెంట్ అని నిధులు మళ్లించి గోస పడి మోసపోయి సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాలలో అధికారం కోల్పోయిందని,20242025 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లు ఇందులో 34% లాభాల వాటా రూ.2173.96 కోట్లు, సింగరేణి కార్మికులకు పంపిణి చేయవలసి ఉండగా రూ. 4034 కోట్లు డెవలప్ మెంట్ అని లాభాల వాటాను దారి మళ్లించిన యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం. రూ. 2360 కోట్ల లాభాల వాటా పంపిణి 34% అని కుట్ర పూరితమైన అంకెల గారడీ చేసిన సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం,తలోగ్గిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుకేవలం 2360 కోట్ల పైన 34% రూపాయలు 802.4 కోట్ల లాభాల వాటా మరియు కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5500 లెక్కించగా రూ.16.6 కోట్లు మొత్తం రూ.819 కోట్లు పంపిణి కేవలం 12.8 శాతం మాత్రమే కార్మికులకు లాభాలు, అంకెల గారడీతో సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు.సింగరేణి కార్మికుల లాభాల వాటా పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్కృత ప్రచారం నిర్వహించి 65 మంది ప్రజాప్రతినిధులతో అట్టహాసంగా నిర్వహించి అంకెల గారడితో సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి ఆర్థిక నష్టం చేసిందని పేర్కొన్నారు. పున్నమనేని వేణుగోపాలరావు, ఉప ప్రధాన కార్యదర్శి, గోగుల విద్యాసాగర్ జాయింట్ సెక్రెటరీ, మర్రి సంతోష్, పిట్ కార్యదర్శి, కే. శ్రీనివాస్, కాసెట్టి నగేష్, బండారి శ్రీనివాస్, గోగుల రవీందర్, పొన్నగంటి శ్రీనివాస్ ఎండి జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ

**ప్రజాపక్షం / నస్పూర్ :**నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ పేర్కొన్నారు. సోమవారం జాతీయ స్థాయి 51వ వెబినార్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని రాజౌరి జిల్లా కలెక్టర్ అభిషేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి జల సంచాయి జన భగీదారి కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా అర్చన వర్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు అభినందనీయమని ప్రశంసించారు. జల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన జిల్లాలకు రూ.2 కోట్ల ప్రోత్సాహక బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 18 మండలాల్లో 43,545 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 5,372 సామూహిక గుంతలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో భూగర్భ జల స్థాయి గణనీయంగా పెరిగిందని వివరించారు. అటవీ పరిసర ప్రాంతాల్లో బౌండరీ ట్రెంచ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటి నిల్వతో పాటు అటవీ జంతువుల రక్షణకు కూడా ఉపయోగపడిందని చెప్పారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో చెక్ డ్యామ్‌లు, చెట్లు నాటడం ద్వారా భూగర్భ జల స్థాయి పెంపుకు దోహదమైందని వివరించారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసి, మూడు సంవత్సరాల్లో 45 లక్షల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. వర్షాధార పంటల సాగు విస్తీర్ణం పెరిగి, నీటి నాణ్యత మెరుగుపడిందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపుల ద్వారా అవగాహన సమావేశాలు నిర్వహించి జల సంరక్షణపై చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ మంచిర్యాల జిల్లాలో అమలు చేసిన చర్యలు దేశంలోని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. వెబినార్‌లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, మంచిర్యాల విద్యార్థుల అవగాహన అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జన్నారంలో ఉచిత కంటి, ఆరోగ్య శిబిరం

**ప్రజాపక్షం /జన్నారం :**జన్నారం మండల కేంద్రంలో సోమవారం ఉచిత కంటి, ఆరోగ్య శిబిరాన్ని శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖానా, మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ సిటిజెన్ కాన్ఫెడరేషన్ మంచిర్యాల నాయకుడు సైండ్ల మొండయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పిల్లలు సంరక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని, సీనియర్ సిటిజెన్స్ హక్కుల సాధన కోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిరంతర పోరాటం కొనసాగిస్తున్నాం అని తెలిపారు. సమాజంలో వృద్ధుల సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపి సత్యనారాయణ, కార్యదర్శి దుర్గం రాజలింగం, ఉపాధ్యక్షులు పిట్టా రాజారావు, రామకృష్ణ, కోశాధికారి పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు కే. తిరుపతి రెడ్డి, రాజలింగు, సహాయక కార్యదర్శి గాబ్రియల్, పెన్షనర్స్ అసోసియేషన్ జన్నారం మండల అధ్యక్షుడు అడ్డగూరి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరం..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్మల్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నారాయణరావు మెడికల్ ఆఫీసర్,క్యాంపు ఇన్చార్జ్ డాక్టర్ రాంప్రసాద్ తెలిపారు.ఈ యొక్క శిబిరానికి మండలంలోని ప్రజలు,వయవృద్ధులు రావాలని ఈ యొక్క శిబిరానికి ప్రభుత్వ హోమియోపతి వైద్యులు రామంతపూర్,హైదరాబాదు నుండి వైద్య బృందం సిర్గాపూర్ గ్రామంలోని గురుడ రెడ్డి కాపు సంఘం భవనంలో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని మోకాళ్ళ నొప్పు లు,(ఆర్ట్ టీస్) మధుమేహం,షుగర్,బిపి ఇతర జబ్బులకు వైద్య బృందం పరీక్షించి ఉచిత హోమియో మందులను అందించడం జరుగుతుందని ఈ యొక్క అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ కన్నెపల్లి /తాండూర్:**త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కన్నెపల్లి మండలంలో బిజెపి అభ్యర్థులు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాల్లో గెలుపొంది అధిక స్థానాలను కైవసం చేసుకోవాలని బిజెపి మంచిర్యాల జిల్లా కార్యదర్శి, కన్నెపల్లి మండల ఎన్నికల ప్రభారి రామగౌని మహిధర్ గౌడ్ అన్నారు. సోమవారం కన్నెపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మైదం ఆశయ్య ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి మహిధర్ గౌడ్ మండలంలోని ఐదు ఎంపిటిసి స్థానాలకు, జడ్పిటిసి స్థానానికి సంబంధించిన ఆశావాహుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, మండలంలోని ప్రతి గ్రామంలో, బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీ పథకాలను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టడం ద్వారా బిజెపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి బిజెపి మాజీ మండల అధ్యక్షుడు బేర రామన్న యాదవ్, నాయకులు బర్ల పోశన్న, అరికల భీమన్న, బర్ల సంతోష్, ఇందూరి సత్తయ్య, పాముల మల్లేష్, భాస్కర్, రాజు, శ్రీనివాస్, తిరుపతి, ఇందూరి విజయ, గంగాధరం, పోశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు కమిషనర్ ప్రజావాణికి 18 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకొనవలెనని, ప్రజల సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు, ప్రజలకు మరింత దగ్గరయి, శాంతి భద్రతలు పరిరక్షిస్తు ముందుకు సాగడమే లక్ష్య ంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందని కమిషనర్ పి. సాయి చైత న్య అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను వి ని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి స మస్య పరిస్తితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. నే టి ప్రజావాణికి 18 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తు జిల్లా పోలీసుశాఖఆధ్వర్యంలోప్రజలసమస్యలుపరిష్కరిస్తున్నామన్నా రు.

## వాటా ఇవ్వకుండా సినిమా ప్రదర్శన

### న్యాయం చేయాలని మంత్రి వివేక్‌ను వేడుకున్న వెంగళ కనకయ్య




**ప్రజాపక్షం/చెన్నూరు :**చెన్నూరు పట్టణంలోని శ్రీనివాస టాకీస్‌లో తన వాటా ఇవ్వకుండా మోసం చేస్తున్నారని భాగస్వామి వెంగళ కనకయ్య ఆరోపించారు. సోమవారం పట్టణ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన గోడును వెల్లడించారు. ఇరవై ఏళ్లుగా కుర్మ మల్లాగౌడ్, కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్‌లతో కలిసి శ్రీనివాస టాకీస్ నిర్వహిస్తున్నానని, అందులో తనకు 20 శాతం వాటా ఉన్నప్పటికీ, కుర్మ మల్లాగౌడ్ కుమారులు రాజమల్లాగౌడ్, వెంకట స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌లు ఆ వాటాను కొనుగోలు చేసిన తరువాత డబ్బులు ఇవ్వకపోవడంతో తాను తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. ఆరుగేళ్ల క్రితం భయానకంగా లక్షన్నర రూపాయల చెక్ ఇచ్చినా అది బౌన్స్ అయిందని, ఇప్పుడు కూడా న్యాయం చేయాలని కోరుతున్నా, అధికార పార్టీ నాయకులైన వారు నన్ను బెదిరింపులకు గురి చేస్తున్నారని, దిక్కున్న చోట చెప్పుకోమని దబాయిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో న్యాయం కోసం తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని, మంత్రి అనుచరుడైన కుర్మ రాజమల్లాగౌడ్ నుండి న్యాయం జరిగేలా చూడాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరుతున్నానని వెంగళ కనకయ్య పత్రికామాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేశారు.

## వరుణదేవా కరుణించు..




**ప్రజాపక్షం / నందిపేట్ :**ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందనగా వరుణదేవుడు కరుణించడం లేదు. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్తితి. నందిపేట్ మండలంలో ముందుగా నాట్లు వేసిన రైతుల పరిస్తితి అగమ్యగోచరంగా తయారైంది. మండలంలో కంటం, తల్వేద తదితర గ్రామాల్లో రైతులు బోరుబావుల వద్ద నాట్లు వేశారు. అవి ఇప్పుడు కోతకు వచ్చాయి. జిల్లాలో వరి సుమారు నాలుగు లక్షలకు పైగా విస్తీర్ణంలో నాట్లు వేశారు. జిల్లాలో చాలా మండలాల్లో రైతులు కోతలు కోస్తున్నారు. ఈ సమయంలో వాయుగుండం రావడం భారీ వర్షాలు పడడంతో కోతకు వచ్చిన వరి అడ్డం పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట కోసిన వారు వడ్లను ఆరబోయడం కో సం నానా తంటాలు పడుతున్నారు. ఇంకా వ రి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. ముందుగా నాటితే ఎన్ని తంటాలో... రెండవ పంట చివరి దశలో సాగునీటి ఇబ్బంది ఉం టుందని భావిస్తే ఈ పరిస్థితి నెలకొందని రై తు లు బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెం టనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల ని లేకుంటే నష్టపోతామనిరైతులు అంటున్నా రు.

## కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగం వెంటనే నిలిపివేయండి

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత

**ప్రజాపక్షం/ మంచిర్యాల :**జిల్లాలో చిన్నపిల్లలలో దగ్గును నియంత్రించేందుకు వినియోగించే కోల్డ్ రిఫ్ సిరప్ వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిజి. హెచ్ ఎస్), తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వెంటనే ఆపాలని, సిరప్ సంబంధిత నిల్వలు జిల్లాలో అందుబాటులో లేవని, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మాసిస్టులు, ఏజెన్సీలు తమ వద్ద సిరప్ నిల్వలు ఉన్నట్లయితే వెంటే సమాచారం అందించాలని తెలిపారు. తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా మే 2025 నెలలో తయారు చేసిన బ్యాచ్ నం. ఎస్ఆర్ 13 నుండి వచ్చిన కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగించడం వలన చిన్న పిల్లలలో అనారోగ్య సమస్యలు రావడంతో ఈ మందు నిషేధించడం జరిగిందని, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అనేక మంది పిల్లల మరణానికి కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగంతో సంబంధం ఉండటంతో ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం నమోదు చేసుకున్న అన్ని ఆసుపత్రులు, ఫార్మసీ కేంద్రాలు, చిన్నపిల్లల వైద్యులు, ప్రైవేట్ వైద్యుల వద్ద కోల్డ్ రిఫ్ సిరప్‌లు ఉండరాదని, సిరప్ నిల్వలు కలిగి ఉన్న వారు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో టోల్ ఫ్రీ నం. 1800 599 6969 లో వివరాలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభావిత బ్యాచ్ సిరప్ నిల్వలను గుర్తించి, నిలిపివేయడానికి ఫార్మసీలు, హోల్ సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తమ పరిధిలోని గ్రామాలలో ఉన్న ఫార్మసీల వద్ద ఉన్న సిరప్‌ల వివరాలు తీసుకోవాలని తెలిపారు. 2 సం॥ల వయస్సు లోపు గల పిల్లలకు ఎలాంటి దగ్గు మందుల వినియోగానికి వైద్యులు సూచించరాదని, తల్లిదండ్రులు పిల్లల వైద్య నిపుణుల సూచన ద్వారా మాత్రమే మందులను వినియోగించాలని, ఫార్మాసిస్టులు, డ్రగ్గిస్టులు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి:ఎంపి అరవింద్



**ప్రజాపక్షం/ఎడపల్లి:**పార్టీలో చేరిన కొత్త, పాత నాయకులందరూ ఏకతాటిపై నడుస్తూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ సూచించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు బిజెపిలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రెంజల్ మండలం కళ్యాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మైని మోహన్, యూకే రమణతో పాటు బోర్గం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు జనగాం శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సాయిరెడ్డిలు భారతీయ జనతా పార్టీలో చేరారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన పట్ల ఆకర్షితులై ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వాన్ని బలపర్చడానికి వీరంతా సోమవారం హైదరాబాద్‌లోని ఎంపి అరవింద్ నివాసంలో బిజెపి కండువా కప్పుకున్నారు. ఎంపి అరవింద్ వారికి సాదరంగా ఆహ్వానం పలికి, పార్టీలోకి ఆహ్వానించారు. తాము రాబోయే రోజుల్లో రెంజల్ మండలంలో బిజెపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, రెంజల్ మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌ఛార్జి కూరెళ్ల శ్రీధర్, మండల అధ్యక్షులు క్యాతం యోగేష్, జనరల్ సెక్రెటరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ప్రసాద్, నాగరాజు, గంగదాసు, అనిల్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చిన్నారెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/ఆర్మూర్:**మండలంలోని పల్లె (హరిపూర్)లో ఇటీవల అనారోగ్య కారణాలతో ఆకస్మాత్తుగా మరణించిన బైరగోని కాశీరాంగౌడ్ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి సోమవారం పరామర్శించారు. గ్రామంలోని బాధిత ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చారు. మృతికి గల కారణాలు తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఆయనవెంట దాసరి శ్రీకాంత్, రాంసన్, రంజిత్‌కుయిర్, శ్రీనివాస్, ధర్మయ్య, సుధాకర్, రవి, అజీమ్, నితిన్, రాజు, సంతోష్, లక్ష్మ ణ్ తదితరులున్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినయ్‌రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/నిజామాబాద్:**రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి రూరల్ క్యాంపు కార్యాలయంలో సోమవారం పరామర్శించారు. గత నెల 29న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తల్లి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న వినయ్‌కుమార్‌రెడ్డి నగరంలోని బైపాస్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, నాయకులు పండిత్ పవన్, అశోక్, భూపేందర్, నటరాజ్, నాయకులు ఉన్నారు.

## వడ్యాట్‌లో కళ్యాణ మంటపం ప్రారంభం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన బలరాం రెడ్డిస్ పంక్షన్ హాల్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ పంక్షన్ హాల్ ను రెండు కోట్ల రూపాయాల ఖర్చులతో పంక్షన్ హాల్ నిర్మించారు. పంక్షన్ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ మండపం గ్రామంలో నిర్వహించడం పట్ల గ్రామస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ప్రధానం

### జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్..



**ప్రజాపక్షం/ఖానాపూర్:**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే నెతిక హక్కు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు లేదని నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు.సోమవారం ఖానాపూర్ పట్టణం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశానికి హాజరై,రాబోయే ఎన్నికల్లో బీజేపీ నాయకులు కష్టపడి పని చేసి,బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని బీజేపీ జడ్పీటీసీ,ఎంపీటీసీలు,ఎంపీపీ కైవసం చేసుకోవాలని,పార్టీ అభ్యర్థులుగా ఎవరిది ప్రతిపాదించిన వారి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని,వారి గెలుపే మనం పార్టీకి ఇచ్చే బహుమానం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం రవీందర్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్ కుమార్,జిల్లా సెక్రెటరీ మదిరే శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కంతి లింబాద్రి,సీనియర్ నాయకులు చిలుకూరి తిరుమల గిరి,ఇనుముల స్వామి,బక్కశెట్టి వెంకట్రాములు,గుగ్లావత్ సురేందర్,జెట్టి సురేందర్,ఎనగందుల నారాయణ,ఉపాధ్యక్షులు పుప్పాల పవన్,పెట్టేం చంద్రశేఖర్,సెక్రెటరీ లు దూస గంగరాజం,కాలేరి రాజేందర్,బూత్ అధ్యక్షుడు దాడిశెట్టి కృష్ణ,కందుకాల కమలాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అందరి అభిప్రాయం మేరకు పార్టీ అభ్యర్థుల ఖరారు

### ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని :ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బైంసా:**నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తులు,పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి,అందరి అభిప్రాయం మేరకే బిజెపి పార్టీ అభ్యర్థులను ఖరారు చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.సోమవారం బైంసా పట్టణంలోని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీ లో కుభీర్,కుంటాల,బైంసా,నర్సాపూర్,మండలాల బిజెపి నాయకులతో వేరు వేరు గా సమావేశాలు ఏర్పాటు చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.కలిసి కట్టుగా ఉండి అన్ని చోట్ల బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు.కష్ట పడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ తప్పకుండా గుర్తింపు ఇస్తుందన్నారు.నియోజకవర్గం లోని అన్ని జెడ్పిటీసీలు,ఎంపిపి స్థానాలను కైవసం చేసుకునే దిశగా ముందుకు సాగాలన్నారు.ప్రతి మండలానికి జెడ్పీటీసీ అభ్యర్థులు ముగ్గురు చొప్పున ఖరారు చేసి పంపించడం జరుగుతుందని,ఎం.పి.టి.సి అభ్యర్థుల ఎంపిక తీరు ఆదే విధంగా ఉంటుందన్నారు.సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకు టికెట్ లు ఖారారు.చేస్తామన్నారు.కార్యక్రమం లో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోయిరా బతుకమ్మ పోయిరా..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**మండలంలోని కంజర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.16 రోజులు గౌరమ్మకు పూజలు చేసి చప్పట్లతో పాటలు పాడి నృత్యాలు చేసి పూజలు నిర్వహించారు.సోమవారం రోజున ప్రకృతి పరంగా లభించే పువ్వులు గునుగు,తం గేడు,బం తి,చా మంతి వివిధ రకాల పూలను సేకరించి మహిళలు పిల్లలు కలిసి సద్దుల బతుకమ్మను అందంగా పేర్చి పసుపుతో గౌరమ్మను చేసి బతుకమ్మపై ఉంచి పూజలు నిర్వహించారు.బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో పాటలు పాడారు.గ్రామంలో ప్రధాన వీధుల గుండా డీజే పాటలకు పిల్లలు పెద్దలు ఆడ పడుచులు అంతా ఒకచోట చేరి కోలాటమాడుతూ నృత్యాలు చేశారు.గ్రామ శివారులో ఉన్న చెరువులో బతుకమ్మ కు పూజలు నిర్వహించి పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ నిమగ్నం నిమజ్జనం చేశారు.

# కరీంనగర్ జాగృతిలో చేరికలు



**ప్రజాపక్షం/ కరీంనగర్ :** సమస్యలు లేని సామాజిక తెలంగాణ సాధనే కవితక్క లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో తె లంగాణ జాగృతిలో బిసి కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, కోత్వాల ఆంజనేయు లు తదితరులు జాగృతిలో చేరారు. వారిని జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరి ప్రసాద్ కండువా కప్పి జా గృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడం జరుగుతుందని మన స ంస్కృతి, సాంప్రదాయాలు, మన అస్తిత్వాన్ని కాపాడటం కోసం నిరంతరం జాగృతి కృషి చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు సేవా చేయడమే లక్ష్యంగా కవితక్క జాగృతిని స్థాపించిందని ఇప్పుడు జాగృతిని అనుబంధ సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. 42శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలు జరపాలని కోర్టు బిల్‌ను కొట్టివేస్తే మా దగ్గర ప్లాన్ బి సిద్దంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ బీసిలకు రిజర్వేషన్ విషయంలో మోసం చేస్తే ప్రజలు కూడా కాంగ్రెస్‌పార్టీని ఖతం చేసే ప్లాన్‌తోనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి:తహసీల్దార్



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఎడపల్లి సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోసైటీ సెక్రెటరి రాజారం, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 గా మద్దతు ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. సోసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. అలాగే తేమ శాతాన్ని 17శాతంగా నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నందిపేట్ :**ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ ఆదేశాల మేరకు సోమవారం నందిపేట్ మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తోట పద్మకు 25 వేల రూపాయలు, రఫత్ సుల్తానాకు 27 వేల 500 చెక్కులు అందజేశారు. ఈ డబ్బులు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, కాంగ్రెస్ నాయకులు మంగళారపు తుక్కన్న, గుండు హరీష్, దమ్మాయి శ్రీను, తోట మహేశ్, కాంతం చిన్నయ్య, జావేద్, ముజ్జు, ముస్తాక్ పాల్గొన్నారు.

## పారామెడికల్ కోర్సులకు 8న దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈనెల 8 నుండి 28 వరక పారామెడికల్ కోర్సులైన డిఎంఎల్‌టి 30 సీట్లకు, డయాలసిస్ 10 సీట్లకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఉదయం నుండి సాయంత్రంవరకు ఆయా తేదీలలోని పని దినాలలో వైద్య క ళాశాలకార్యాలయంలో స్వీకరించబడునని ప్రకటన ద్వారా తెలిపారు.

## నిర్మల్‌లో జిల్లా స్థాయి బాక్సింగ్ జట్ల ఎంపిక..

### జోనల్ స్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక పూర్తి..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడియం నందు జిల్లాస్థాయి బాక్సింగ్ (యు14 బాలురు అండ్ యు17 బాలురు.బాలికలు)జట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది.ఎంపికైన ఈ క్రీడాకారులు త్వరలో జరగబోయే జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ జోనల్ పోటీల ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టుకు క్రీడాకారుల తుది ఎంపిక జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎన్.సత్తయ్య (పీడీ),బాక్సింగ్ కోచ్ చందుల స్వామి,వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు,ఏ.రవీందర్ గౌడ్,ఎస్.జి.ఎఫ్.సెక్రెటరీ,నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం కోసం మహిళ హత్య

### నిందితుల అరెస్టు రిమాండ్‌కు తరలింపు

ప్రజాపక్షం/ఎడపల్లి:దూరపు బంధువైన మహిళను దారుణంగా హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దోచుకున్న కేసులో ఎడపల్లి పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. హత్య జరిగిన మరుసటి రోజు నుంచే రంగంలోకి దిగిన పోలీసులు.. క్లూస్ ను చేదించి నిందితుడైన జైతాపూర్ గ్రామానికి చెందిన పురిమేటి బాలకృష్ణ(36) ను, కొండపాక లక్ష్మయ్య(55) లను అదుపులోకి తీసుకొని వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని కొండలవాడికి చెందిన శీలంవార్ లింగవ్వ(55) అనే మహిళ గత నెల సెప్టెంబర్ 28న ఎడపల్లి మండలం పోచారంలోని బంధువుల ఇంటికి బయలు దేరింది. ఈ క్రమంలో ఆమె ధూపల్లి గేట్ వద్ద నుంచి బంధువు అయిన బాలకృష్ణ కు ఫోన్ చేసి, పోచారం వరకు బైక్‌పై డ్రాప్ చేయమని కోరింది. లింగవ్వ ధూపల్లి గేట్ వద్దకు చేరుకోగా, బాలకృష్ణ తన బైక్‌పై ఆమెను తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యాడు. అయితే లింగవ్వ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను చూసి బాలకృష్ణలో దుర్బుద్ధి పుట్టింది. ఎలాగైనా ఆ బంగారాన్ని కాజేయాలనే దురాశతో ఆమెను డ్రాప్ చేసే క్రమంలో ధూపల్లి గేట్ పక్కనే ఉన్న చెరుకు తోటలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఇనుప రాడ్‌తో లింగవ్వ తలపై కొట్టి దారుణంగా చంపేశాడు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న బంగారు గుండ్లు, చెవి కమ్మలు దొంగిలించుకొని పారిపోయాడు. బాలకృష్ణ జులాయిగా తిరుగుతూ, అక్రమ సంబంధాలు పెట్టుకునేవాడని పోలీసులు గుర్తించారు. లింగవ్వ కనిపించకపోవడంతో ఆమె కూతురు సురేఖ, ఈ నెల 2న ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, అదేరోజు మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరుసటి రోజు తెల్లవారుజామున జైతాపూర్ గ్రామస్తుల ద్వారా పోలీసులకు కీలక సమాచారం అందింది. బాలకృష్ణ ఆటోలో ఓ శవాన్ని తీసుకెళ్తుండగా గ్రామస్తులను చూసి పారిపోయినాడని తెలియడంతో, పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ లభించిన శవం లింగవ్వదేనని కుటుంబ సభ్యులు గుర్తించారు. పోలీసులు పంచనామా చేసి, హత్య కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా సోమవారం పోలీసులు జైతాపూర్ గ్రామానికి చెందిన పురిమేటి బాలకృష్ణను పట్టుకొని విచారించగా, అతను నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారాన్ని అమ్మి ఆ డబ్బుతో బాలకృష్ణ ఆటో కొనుగోలు చేసినట్లు తేలింది. అదే ఆటోలో శవాన్ని తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన దర్యాప్తులో.. నిందితుడు బాలకృష్ణ దగ్గర నుంచి బంగారు గుండ్లు ఐదు, బంగారు చెవి కమ్మలు, హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, అలాగే దొంగిలించిన డబ్బుతో కొనుగోలు చేసిన ఆటో, బైక్, ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు.

## సకాలంలో భూభారతి సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్



ప్రజాపక్షం/బోధన్:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని అర్జీలను వెంటవెంటనే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా వర్ని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులలో ఎన్ని అర్జీలు పరిష్కరించారు. ఎన్ని పెండింగ్‌ల ఉన్నాయని, ఎంతమందికి నోటీసులు ఇచ్చారని, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## పిఎల్‌విలే జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు కీలకం



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు న్యాయ సహాయ సేవకులు కీలకమైన వారని, సమాజంలోని రుగ్మతలను, అట్టడుగు ప్రజలకు న్యాయపరమైన సేవలను అందించే కార్యనిర్వాహకులే పారా లీగల్ వాలంటీర్లు అని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఉదయ్ భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సమావేశ మందిరంలో న్యాయసేవా సహాయకులకు ఉచిత అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ కార్యదర్శి న్యాయవాది మాణిక్‌రాజ్‌లతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ వచ్చిన 30 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, గ్రామాభివృద్ధి కమిటిల పేరున సాగిస్తున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయగలిగిందని అన్నారు. సమాజంలోని అట్టడుగు ప్రజలకు న్యాయ సేవలను అందించాలన్న కార్యక్రమాన్ని న్యాయ సేవా సహాయకుల సహాయ సహకారాలతో విజయవంతంగా పలు కార్యక్రమాలను చేసుకోవడం జరిగిందన్నారు. కోర్టులలో రాజీకి రాగలిగిన కేసులను న్యాయ సేవ సహాయకుల సహకారంతో ఎన్నో కేసులను రాజీకుదుర్చి కక్షిదారుల జీవితాలలో ఆనందాన్ని పంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా 26 మంది పిఎల్‌విలకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సిబ్బంది శ్రావణ్, సీనియర్ పిఎల్‌వి ఆశా నారాయణ, జీవన్ రావు, పద్మసింగ్, నరసింహులు, వినీల, డిఎల్ఎస్ఏ సిబ్బంది, పిఎల్‌విలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో క్షయవ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకుంటారు

### మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి



ప్రజాపక్షం/ఎడపల్లి:పౌష్టికాహారంతో క్షయవ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకుంటారని మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి వెల్లడించారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో క్షయవ్యాధిగ్రస్తులకు ఉచితంగా పోషకాహార కిట్లులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజు చికిత్సతో పాటు ఈ అదనపు పోషకాహార కిట్లును వినియోగించుకొని వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి పోషకాహార కిట్టులో బియ్యం, పప్పులు, నూనె, నువ్వుల చిక్కి, పల్లిపట్టి, నెయ్యి, ఖర్జురం తదితర వస్తువులు ఉంటాయని అన్నారు. ఈ కిట్టు వారు నెల వారి తీసుకొనే మందులతో పాటు కిట్టును కూడా ఇవ్వడం జరుగుతుందని, ఇది కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేయబడుతుందని అన్నారు.

## పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్న నిజాంసాగర్



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంకు చేరుకుందని సోమవారం నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి 32,820 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండగా అదే మోతాదులో నీటిని 5 వరద గేట్ల ద్వారా మాంజీరాకు వదిలిపెడుతున్నట్లు పేర్కొన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను పూర్తిస్థాయి నీటిమట్టంతో కొనసాగుతుందన్నారు.

## ఇసుక ఆటో ట్రాలీ ఢీ: గేదె మృతి



ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రం శివారులో ఇసుక అక్రమ రవాణా ప్రమాదానికి దారి తీసింది. వేగంగా వెళ్తున్న ఓ ఇసుక ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో ఒక గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన నీళ్ల మడుగు వద్ద చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రం శివారు ప్రాంతం నీళ్ల మడుగు వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ఆటో ట్రాలీ భీభత్సం సృష్టించింది. బోధన్ నిజామాబాద్ వైపు ఇసుక లోడ్‌తో అతివేగంగా దూసుకెళ్తున్న ఆటో ట్రాలీ అదుపు తప్పి గేదెల మందలో గల ఓ గేదెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గేదెల మందలోని ఓ గేదెను ట్రాలీ బలంగా ఢీ కొట్టడంతో అది తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. గేదెలపై ఆధారపడి జీవనం సాగించే రైతుకు ఈ ఘటన తీవ్ర నష్టాన్ని కలిగించింది. అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా అతివేగంగా నడపడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలని, వేగంగా వాహనాలపై నిఘా ఉంచి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కొమురం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం

### ఫలించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కృషి

ప్రజాపక్షం/ఖానాపూర్ :జల్,జంగల్,జమీన్‌పై హక్కుల కోసం నిజాం సర్కార్‌కు ఎదురొడ్డి సాయుధ పోరాటం చేసి వీరమరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది.ఆదివాసులకు ఆరాధ్య దైవమైన కుమ్రం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిని ముఖ్య మంత్రి అంగీకరించి ఈ నెల మంగళవారం ఆశ్వయుజ మాసం పౌర్ణమి రోజున కుమ్రం భీం వీరమరణం పొందిన పుణ్య భూమి జోడే ఘాట్ లో జరిగే వర్ధంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి,జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణారావుకి,మంత్రి సీతక్కకి,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోచమ్మ ఆలయ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయండి

ప్రజాపక్షం/లోకేశ్వరం :లోకేశ్వరం మండలంలోని పొట్ పెల్లి బి గ్రామంలోని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పోచమ్మ ఆలయ ప్రహరీ గోడ ధ్వంసం కావడం జరిగిందని ప్రహరీ గోడ కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు వినతి పత్రం అందజేశారు.అలాగే గ్రామంలోని పొలాలకు పోయేందుకు రహదారులు సరిగా లేవని ఎడ్ల బండ్లు పోయేందుకు రహదారులకు మొరం రోడ్లు పోయడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ జాదవ్,చిన్న సాయన్న,గణేష్,నరేందర్,అంకం మారుతి,సాయిరాం,నరసయ్య,భోజన్న,వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు శిక్షణ

ప్రజాపక్షం/బోధన్:స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని బోధన్, ఎడపల్లి, రెంజల్, సాలూరా మండలాల పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణకు తీసుకోవల్సిన ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## మహిళా కార్మికురాలును సన్మానించిన ఏఐటియుసి నాయకులు

ప్రజాపక్షం/పెద్దపల్లి :సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో పదవి విరమణ చేసిన మహిళా కార్మికురాలు కీర్తి వెంకట లక్ష్మీ కి పూల గుచ్చం అందించి శాలువా కప్పి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు సన్మానించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మద్దిఎల్లా గౌడ్ పదవి విరమణ చేసిన మహిళా కార్మికురాలు కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. పదవి విరమణ చేసిన కీర్తి వెంకట లక్ష్మీ తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి.ఎస్.పి అధికారుల తో పాటు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్ ఎస్ వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, సహాయ కార్యదర్శి బుడిమె సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల వార్షికోత్సవాలు: కొండేల మారుతి

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : మంథని విద్యార్థి యువత స్వచ్ఛంధ సంస్థ 42 వసంతాలు..యశస్సు సమాచార వేదిక 40వసంతాల వేడుకలను విజయవంతం చేయాలని కొండేల మారుతి కోరారు.సోమవారం నాడిక్కడ సంస్థాగతకార్యాలయంలో సమాచార ఆహ్వాన పత్రిక లను గట్టు నాగన్న ఆవిష్కారించారు.రెండు వేలకు పైగా స్ఫూర్తి, ప్రయోజిత కార్యాక్రమాలను అలాగే చారిత్రాత్మక సమాచార సంచికల ఆవిష్కరణ ప్రముఖుల సత్కారవీకలుగా యశస్సు శ్రేష్ఠ పతాకలై సంస్థ 40 వసంతాలుపూర్తి చేసుకున్నాయని ఆయన అన్నారు.ఈనెల 12 వతేది ఆదివారం నాడు హైదరాబాద్ లోపని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వారి ఆడిటోరియంలో ఉత్సవం నిర్వహిస్తున్నమన్నారు. ఆరోజు ఉదయం శ్రేయోభిలాషులకు హాజరై విజయవంతం చేయాలని కొండేల మారుతి కోరారు. ఈ సందర్భంగా హాజరై ప్రసంగించిన గట్టు నాగన్న,సంఘీభావం ప్రకటించారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



**ప్రజాపక్షం/ములుగు:** వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లంపల్లి, జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకొని, సెంటర్‌లలోని అన్ని రికార్డులను రిజిస్టర్లలను పరిశీలించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మాతా సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు 100 శాతం చేయాలని, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు సరైన సమయంలో చేయాలని జాతీయ టిబి నియంత్రణ కార్యక్రమంలో ప్రతి ఆశ పది తెమడ పరీక్షలను ప్రతి నెలలో చేయించాలని వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేసి వారికి మందులను పంపిణీ చేసి ట్రీట్‌మెంట్ మొదలు పెట్టాలని, జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ పరీక్షలను నాలుగవ విడతలో స్క్రీనింగ్ చేయాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100 శబూతం చేయాలని లేనియెడల సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజన్న, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవలక్ష్మి షాపింగ్ మాల్ లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దసరా పండగను పురస్కరించుకొని వరంగల్ జెపిఎస్ రోడ్డులో ఉన్న వైభవలక్ష్మి షాపింగ్ మాల్ నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపి కడియం కావ్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి విజేత కాశిబుగ్గకు చెందిన జి రోషిణి, కూపన్ నెంబర్ బి373, గల వారికి ఒక కిలో వెండి బహుమతి గెలుచుకున్నారు. రెండవ బహుమతి విజేత రెడ్డిపాలెంకు చెందిన జి ప్రియాంక కూపన్ నెంబర్ 250 టివిఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ దసరా పండగ శుభ సందర్భంలో ప్రజలకు ఆనందాన్ని పంచేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కష్టమర్ల విశ్వాసం మాల్ విజయానికి మూలకారణమని అభినందనలు తెలిపారు. విజేతలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్రమ ంలో వైభవలక్ష్మి షాపింగ్ మాల్ డైరెక్టర్లు ప్రదీప్, హరీష్, రిషిత, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని కొత్తూరు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ వీరపాక స్వామి అక్క పసునూరి పీరమ్మ అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు సోమవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల పరిరక్షణ మనందరి బాధ్యత

ఎఫ్ఆర్ఓ రవికిరణ్

**ప్రజాపక్షం/ఖానాపూర్:** వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ నర్సంపేట రేంజ్, లీడ్ ఫౌండేషన్ సంయుక్తంగా పాకాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల బహుమతి ప్రదానోత్సవానికి నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రవికిరణ్ మాట్లాడుతూ వన్యప్రాణుల మనుగడ పర్యావరణ సమతుల్యత మీదనే ఆధారపడి ఉందని, జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని, జీవ వైవిధ్యానికి అలవాలమైనటువంటి అడవులను, వన్యప్రాణులను సంరక్షించుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు యువత పర్యావరణానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికుమార్, శోభారాణి మాట్లాడుతూ కొందరు వ్యక్తుల స్వార్థం వలన అన్ని జీవ రాశులకు ప్రమాదం ఏర్పడిందని, ప్రజల్లో పర్యావరణ స్పృహను కల్పించడం కోసం మరింతగా కృషి చేయాల్సి ఉందని అన్నారు. మాన కార్యకలాపాలు ఏ జీవికి అపకారం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ నైతికత కలిగి ఉండాలని, ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని కోరారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్థాయిలో స్పందన లభించిందని ఎఫ్ఆర్ఓ రవికిరణ్, రవికుమార్‌లు తెలిపారు. చిత్రలేఖనం పోటీలో యువన్, ఈశ్వర్ నాయక్, సాయి వైష్ణవి, నిత్య నూతన, శ్రీనిత, తేజస్వి, వ్యాసరచన పోటీలో హాబీబున్నీసా, స్నితిక, అంజలి, శృతి, మేఘన, శివ సాయి, తదితరులు విజేతలుగా నిలిచారు. వీరిని పలువురు అభినందించారు.సెక్షన్ ఆఫీసర్ ధర్మ, అటవీ శాఖ సిబ్బంది ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఎల్లమ్మ బోనాలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వరస్వామి, సురామాంబ, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, దేవతల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా సోమవారం కంఠ మహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మలకు బోనాలతో నర్సంపేట పట్టణంలోని గౌడ కులస్తులందరూ శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీగా డప్పుచప్పుళ్ల నడుమ, జెట్టి కళాకారుల విన్యాసాలు మధ్యలో బయలుదేరారు. అనంతరం శ్రీ కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మకు బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపాధ్యక్షులు గాదగొని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగలగాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలి వెంకటనారాయణ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు , కార్యదర్శి మాజీ అధ్యక్షులు,గౌడ వెల్ఫేర్ సభ్యులు పుల్లూరు శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, వడ్లకొండ పవిత్రన్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్, బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డిలు విమర్శించారు. నర్సంపేట పట్టణంలోని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్డ్స్ సోమవారం విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుందన్నారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిందన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదని, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదని, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బిఆర్టియూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, గందే చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులుమచ్చిక నర్సయ్య గౌడ్, గాంధీ, రమేష్, పున్నం రమేష్, బిక్షపతి, పద్మనాభ రెడ్డి, రాంప్రసాద్, బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేద్దాం

హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** విజయవాడ వాంబే కాలనీకి చెందిన చిలుక నాగమణి (బుజ్జమ్మ )పెద్దకార్మ సందర్భంగా వారి కుమారుడు కరుణ కుమార్ కి హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసమే నా జీవితం అంకితం చేసి మొక్కలు నటుతున్నాను ఒక్క రోజు కాదు రెండు రోజులు కాదు ఒక సంవత్సరం కాదు రెండు సంవత్సరాలు కాదు అక్షరాల 17 సంవత్సరాలకు పైగా మొక్కలు నటాను. ఒక మొక్క కాదు రెండు మొక్కలు కాదు ఒక లక్ష కాదు రెండు లక్షలు కాదు అక్షరాల 17 లక్షల మొక్కలు పైగా మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేసి రాబోయే భావితరాల కోసం నా వంతు కృషి చేస్తున్నాను. అంతరించి పోతున్నా వాతావరణ మార్పులకు అనుగుణంగా మానవులం అందరం మనస్సు మనస్సు కలిపి మన బాధ్యతగా మొక్కలు నటుదాం. ఈ కార్యక్రమంలో పోలిశేటి నరసింహారావు.సుశీల దంపతులు. తమ్ము ల్లు కూతుర్లు.అల్లుళ్ళు.చెల్లెళ్ళు మరుదులు. బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం అంటే వేడుక కాదు.. సామాజిక బాధ్యత..

ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాభూక్యా మురళీ నాయక్ గారి జన్మదిన వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గడిపెల్లి చరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ నేతృత్వంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉదయం ప్రారంభమైన ఈ శిబిరంలో యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. జన్మదినం అంటే కేవలం వేడుక కాదు, సమాజానికి ఉపయోగపడే రోజుగా మార్చుకోవాలి అనే ఎమ్మెల్యే మురళీ నాయక్ సిద్ధాంతం మేరకు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం నిర్వహించారు. రక్తదానానికి ముందుకు వచ్చిన యువతకు ఫోన్ లో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. చివరగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేవరం ప్రకాష్ రెడ్డి, రమేష్ చందర్ రెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, మిట్ట కంఠి రాంరెడ్డి, చిట్టే వెంకన్న, ఖలీల్ పాషా, రమేష్, బోడ రవి,బెల్లం కొండ శ్రీనివాస్, నర్సింగ శ్రీనివాస్, గునిగంటి కమలాకర్, గార్లపాటి సాయి తేజ, రాంపల్లి నవీన్, గొల్లపల్లి మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపనలో బాదం ప్రవీణ్

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాత విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీన్‌తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం, మహిపాల్ రెడ్డిలు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.